

పెద్దకథ

# వీకర్ సెక్షన్లు

సదానంద్ శారద

(గత వారం తరువాయి)

"అట్లనా... అరిజనవాడను బుట్టలేసుకోవాల్నని చూస్తున్నాడు రంగడు. నాకు పోటీకి వస్తాండన్న మాట... వాని బలుపు వంచుతాను..." మీసం మీద చేయి వేశాడు చిన్నయ్య.

"ఆడి ఎంట ఏనుగు ల్లెక్క ఐదారు మంది వున్నరుండి... రౌడీ నాకొడుకులు గావచ్చండి..."

"అరేయ్ గుమాస్తాను ఇటు పిలువు-" ఒక పనివాడికి చెప్పాడు చిన్నయ్య.

గుమాస్తా శంకరయ్య వచ్చాడు.

"పిలిచిండ్లా సార్..."

"సూడు శంకరయ్య... నువ్వు గుండాగాణ్ణి తెస్తివి గదా వాడేడి?" శంకరయ్యను చూసి అడిగాడు చిన్నయ్య.

"ఉన్నదు సార్..."

"వాణ్ని...వాని ఏంట వున్న గుండాల్ని జెల్ది పిలిపించు అర్జంటు—"

"అట్లాగే సార్..." అని శంకరయ్య వెళ్లిపోయాడు."

కాస్త స్పృహలోవున్న ఒక చెంబు పార్టీ నాయకుడు పరుపు మీది నుంచి లేచి చిన్నయ్య దగ్గరకి వచ్చి—

"ఆ తపాలా రాస్కల్... కంటె... ముందు మనమే ఒక డాక్టరును ఆ మాదిగోని దగ్గరికి తీసుకెళ్తె మంచిది... అని సలహా ఇచ్చాడు.

"లేకపోతే ఆ తపాలా పార్టీ రంగడే డాక్టర్ను తీసుకుపోయిండు అనుకోండ్లి... అప్పుడు అరిజన వాడంత ఏమనుకుంటరు? ఈ దొర మాకోసం శాన కష్టపడ్తాండు. మా దాంట్ల ఒగనికి పానంల బాగలేకపోతే సాయంగ డాక్టర్ను తెచ్చిండు అనుకుంటరు. అప్పుడు అరిజన వాడంతా ఆ రంగడి వశమై పోతుంది. రేపు ఎలక్షన్లల్ల వాడికే ఓటేస్తరు. చిన్నయ్య గారికి ఏయరు. కాబట్టే మనమే వాడికంటె ముందుగా ఓ డాక్టర్ను తీసుకొని అరిజన వాడకు ఎల్లాలి. ఆ మాదిగోని చేత టాబ్‌లెట్ మిగించాలి. అప్పుడు ఆ మాదిగోనికి మనం చేస్తున్న సేవ మిగతా జనం చూస్తరు. మన వైపు వుంటరు. మన ఓట్లకు ధోకా వుండదు—" అన్నాడు మరో నాయకుడు.

"నివ్వద్దే... కాని వున్న ఫలంగా మనకిప్పుడు డాక్టరెట్ల వస్తదు?" సందేహం వెలిబుచ్చాడు ఇంకొక నాయకుడు.

"ఈ ఉర్లె డాక్టర్లు లేరా?" మరో నాయకుడి ప్రశ్న.

"మా ఊళ్లె కెవలన్న డాకుటరు వొత్తె రొండు దివాల్ల జబ్బువపడ్డ మడిసి లెక్క అయితడు. గందుకె డాకుటర్లు లేరు బాంచెను—" అన్నాడు ఈరడు.

"మరి ఆ తపాలా పార్టీ రంగడికి ఎలా దొరుకుతున్నడయ్యా డాక్టరు?..."

"ఆళ్ళ ఇంట్ల ఏదో కార్యం బడిందట. నిన్న చాన మంది సుట్టాలు వచ్చిండ్లు. దాంటె డాకుటర్లు వున్నరో ఏందో—" ఈరని పక్కన నిల్చున్న పనిమనిషి చెప్పాడు.

"ఆ... నాకొక ఉపాయం తోస్తాంది" అన్నాడు బొజ్జ నిమురుకుంటూ ఓ నాయకుడు.

"ఏందో చెప్పండి..." కుతూహలంగా అడిగాడు చిన్నయ్య.

"ఆడు ఇప్పడే డాక్టర్ను తెస్తం అని పోయిండేమో... మనం వాడికంటె ముందుగాల్నె డాక్టర్ను కొంటబోదాం..." అన్నాడు బొజ్జ నాయకుడు.

"అదేఎట్లననే కదా ఆలోచన చేసేది..."

"మన దాంట్ల ఎవలూ డాక్టర్లు లేరా?" అని అడిగాడు వీకర్ సెక్షన్ల పార్టీ అని చెప్పుకుంటున్న చెంబుపార్టీ బొజ్జ నాయకుడు.

అందరిని ఒకసారి కలయజూసి— "లేరు" అని చెప్పాడు చిన్నయ్య.

"తలుచుకుంటె మనలో పతి ఒక్కడూ డాక్టరేనయ్యా..."

"అది సరేనండి... ఇప్పుడీ గండం గెట్టెక్కేదెట్లా? ఆ రంగడు... ఆ తొత్తు నాకొడుకు అరిజనుల ఓట్లన్ని కొట్టేస్తడండి... ఒకటా రొండా రొండు వందల ఓటు ;... ఈకర్ సెక్షన్లంతా గిట్లనే తపాలా పార్టి రంగని పాలైతె మా గతేం కావాలె? మన పార్టీ పరువేం గావాలె? నిజానికి ఈకర్ సెక్షన్ల సేవ చేసెటోల్లం మనం కదా... మన పార్టే ఈకర్ సెక్షన్ల పార్టీ కదా... ఆ ఈకర్ సెక్షన్ మాదిగోడికి మందులు ఇప్పించె హక్కు ఆ రంగడికి ఎక్కడిది? అది మన హక్కు. మనం చేసే పని... మాదిగోళ్ళు, మన్నెపోల్లు, కమ్మరోల్లు, కుమ్మరోల్లు, బెస్తోల్లు, ఈ ఈకర్ సెక్షన్లంతా మనోల్లండి... ఆడెందుకు పోతాండు వాళ్ల ఇండ్లల్లకు" అంటూ ఆవేదన వెలిబుచ్చాడు చిన్నయ్య దొర.

"నీకేం ఫరవాలేదయ్యా చిన్నయ్యా... ఈకర్ సెక్షన్లను వాడి పరం కానిస్తామా... ఇంత మంది నాయకులం వుండి!... ఓ తెల్లకోటు వుండేమో చూడు..." అన్నాడు బొజ్జ నాయకుడు.

"తెల్లకోటా! ఎందుకు?"

"అబ్బ! ముందు తేవయ్యా చెప్తా..."

ఈరన్ని పంపించి ఓ పాత తెల్లకోటు తెప్పించాడు చిన్నయ్య—

"అరే ఇట్రా—"

ఈరన్ని దగ్గరకి పిలుచుకున్నాడు బొజ్జ నాయకుడు—

"అవుతల కార్ల మా డ్రైవరు వుండడు చూడు... వాడ్ని తీసుకురాపో... వాడైతె కొంచెం ఎర్రగ బుర్రగ వున్నడు... ఈ కోటేసుకుంటె అచ్చం అప్పుడే ఆస్పటల్ నుంచి వచ్చిన డాక్టరు లెక్క వుంటడు— మనం ఆ మాదిగోని గుడిసె ముందల నిలబడి... అరిజన వాడల అందరి ఆరోగ్యాన్ని పరీక్ష చేయడానికి పట్నం నుంచి డాక్టర్‌ను పిలిపించినం... ఉళ్లల్ల మలేరియా జొరాలు వచ్చి జీవం పోతున్నరు కదా... అదరికి ఒట్టిగనే మందులు ఇప్పిస్తం... ఇయ్యాల ఈ ఈకర్ సెక్షన్ గాణ్నే చూసి మందిచ్చి పోతాడు డాక్టర్. రేపు నర్సులను, మందులను ఎంట బెట్టుకుని వస్తడు... అని చెప్పాలె. చెప్పినంక అందరు చూస్తాంటె మన డాక్టరు చేత ఆ తపాల గాడి కంటె, ముందుగాల్నె ఈకర్ సెక్షన్‌గాడికి మందులు ఇప్పించాలె..." అన్నాడు బొజ్జ నాయకుడు ఈరన్ని పంపించాక చిన్నయ్యతో—

ఈరడు వెళ్లి బొజ్జ నాయకుడి కారు డ్రైవర్ని తీసుకొచ్చాడు.



"అరేయ్ ఈ కోటేసుకో..." కోటు చూపించాడు.

డ్రైవర్ తెల్లమొగం వేసి తెల్లకోటు వేసుకున్నాడు.

"ఆ... నువ్విప్పుడు డాక్టరువి. దొర వెంటబోయి ఓ ఈకర్ సెక్షను గాడికి మందిచ్చి రావాలె..." అజ్ఞాపించాడు నాయకుడు.

"నేనా సార్!..." డ్రైవర్ ఇంకా తెల్లబోయాడు.

అవ్‌నా నువ్వే..."

"దొరా... మరి మందులో?" జ్ఞాపకం చేశాడు ఈరడు.


"మందులా!... మన దగ్గర మందులకేం కొదవరా... మన ఒళ్లే ఓ మందుల పుట్టాయె... ఏది నా బ్రీఫ్ కేస్ ఇటు పట్రా..." అన్నాడు.

ఈరడు బ్రీఫ్‌కేస్ తెచ్చి ఇచ్చాడు. ఆ నాయకుడికి విరోచనాలు కొంచెం ట్రబుల్. అందుకే పర్గోలాక్స్ ఎప్పుడూ దగ్గరుంచుకుంటాడు.

"చిన్నయ్య గారూ ఓ బ్యాగ్ ఇప్పించండి వీడికి—" అన్నాడు చిన్నయ్యతో.

చిన్నయ్య ఓ నల్ల బ్యాగు తెప్పించాడు. ఆ బ్యాగ్‌లో పర్గోలాక్స్ టాబ్‌లెట్స్ వేసి డ్రైవర్‌కు ఇచ్చాడు. ఇంకేం... తెల్లకోటు, నల్లబ్యాగు... డాక్టర్ తయారయ్యాడు!!

"ఇగ డాక్టరును తీసుకపో చిన్నయ్యా ఈకర్ సెక్షన్ల




వాడకు. ఇంతకు ముందు చెప్పిందంతా చెప్పు. నేను రెస్ట్ తీసుకుంటా. రాత్రికి రాజధాని ప్రయాణం కదా..." అన్నాడు బొజ్జ నాయకుడు.

చిన్నయ్య ఆ బొజ్జ నాయకుడి గారి మెడ కౌగలించుకొని... ఆ తరువాత చేయి దొరికించుకొని..."

మీ బుర్ర అమోఘం... మీ లాంటి బుర్రలే మన పెంటు పార్టీకి సిరామంచి" అని పొగిడాడు చిన్నయ్య.

ఆ నాయకుడు బొజ్జ అదిరిపోతుండగా పెద్దగా నవ్వి — "నాదేం బుర్రండి... నాకంటె గొప్ప బుర్రలున్నయండి మన పార్టీల..." అన్నాడు.

"తొందరగా డాక్టరును తీసుకపోండి. లేకపోతే హరిజన వాడలో శత్రువులు చొరబడతారు—" అని హెచ్చరించాడు ఒక నాయకుడు.

బొజ్జ నాయకుడు సృష్టించి ఇచ్చిన డాక్టరును వెంట బెట్టుకుని కొంత మంది ఇసి వాళ్లు కాబోయే ఆస్థాన గుండా పరివారాన్ని తీసుకొని హరిజన సేవకు... వీకర్ సెక్షన్ల సేవకు తరలి వెళ్లాడు చిన్నయ్య దొర.

ఆలస్యమైతే శత్రు పక్షం ఎక్కడ ప్రజాసేవ చేస్తుందోనని భయపడి వురుకులు పరుగులతో హరిజన వాడ చేరుకున్నారు—

అంతలో ఓ విచిత్రం జరిగింది—

తపేలా పార్టీ రంగయ్య కూడా ఓ డాక్టరును వెంట బెట్టుకొని చంద్రయ్య గుడిసె చేరుకున్నాడు—

చిన్నయ్య దొరగారి గుండా గారు... కాబోయే ఆస్థాన గుండా గారు తపేలా పార్టీ డాక్టరుకు అడ్డం నిల్చొని గుడిసె వైపు పోనివ్వలేదు.

"చెంద్రుగాడు... ఈకర్ సెక్షన్లంతా మనోళ్ల డాక్టరు- మనోళ్లను మనం చూసుకోవాలె గాని మంది చూస్తరా... ఉర్లల్ల మలేరియా వుందంటిరి. రేపు నర్సులను మందులను పట్టొకని వస్తనంటిరి. ఇయ్యాల మా చెంద్రుగానికి జెర చూసి మందులిచ్చి పోండ్లి... వానికి జెప్పన రోగం తక్కువ కావాలె... వాడు నాకు కుడి భుజం అసోంటోడు... పో డాక్టరు పోయి చూడు పో..." అని తాను తెచ్చిన డాక్టరును ముందుకు తీసుకపోబోయాడు చిన్నయ్య.

"ఆగవయ్యా... చెంద్రుగాన్ని మా డాక్టరు చూస్తడు- వాడు మా మనిషి... ఈ హరిజన వాడ... ఈకర్ సెక్షన్లంతా మా వాళ్లు... మా పార్టీ కొన్ని ఏండ్ల బట్టి ఈకర్ సెక్షన్ల సేవ చేస్తాంది... ఇప్పుడు కూడా


ఇంతింతయి- అంతంతయి
అయిదు సంవత్సరాల వ్యవధిలోనే
ఎంతో విస్తృత స్థాయికి ఎదిగిన
కమ్మవారి సేవా సంస్థ.........

ముందు "గుడివాడ" లో వెలసి
తర్వాత "విజయవాడ" కు మారి
ఆ వెంటనే "వైజాగ్" కు విస్తరిల్లి
ఇప్పుడు "మద్రాసు" మహానగరంలో కూడా
సంచలనాత్మకంగా సేవలందిస్తోన్న సంస్థ......



దేశ విదేశాలలోని వందలాది
కమ్మవారి వివాహ సంబంధ వివరాలకు
సంప్రదించండి.....

కాకతీయ ఇన్‌ఫర్మేషన్ సర్వీస్
* బెంజిసర్కిల్, లారీఓనర్స్ కళ్యాణమండపం ఎదురు
విజయవాడ-6 Ph: 52492

* ప్లాట్ నెం: 247, సీతమ్మధార, నార్త్ ఎక్స్‌టెన్షన్
విశాఖపట్నం-16

* 697, అన్నానగర్ - వెస్ట్ ఎక్స్‌టెన్షన్
మద్రాస్-600101, Ph: 654974



జూన్ 29 విడుదలలు

గుండెల్ని దడ దడ లాడించే మహాబలి
నిశ్శబ్దంగా ఉరిమే మేఘంలాంటి అరుణ
మెరుపుతీగలా కదిలే ఉజ్వల
పాత్రలకు అపూర్వ రూపకల్పనే
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక పాఠకుల్ని
ఉర్రూత లూగించిన తెలుగువారి
ప్రతిష్ఠాత్మక రచయిత
లల్లాదేవి
* కిన్నెరసాని

"నీడల తో క్రీడలు" నవలతో తెలుగు నవలా
సాహిత్యంలో ప్రవేశించిందో ఉజ్వలతార
ఆంధ్రజ్యోతి - పద్మాలయ "నవలా నవ మోహిని"
పోటీలో తెలుగులో అవతరించిందో
అపురూప రచయిత్రి
హోతా పద్మినీదేవి
ఆ అపురూప రచయిత్రి అపూర్వ సృష్టి
* ప్రత్యూష

పద్మాలయ పబ్లికేషన్స్
రామమందిరం వీధి, ఏలూరు రోడ్, విజయవాడ-2

మేమే చేస్తం... ఎవ్వలను చేయనివ్వం... అంటూ చిన్నయ్య డాక్టరుకు అడ్డు నిలిచాడు తపేలా పార్టీ రంగయ్య.

"మేం మీ కంటె ముందు నుంచే ఈకర్ సెక్షన్ల సేవ చేస్తానం— అసలు మా పార్టే ఈకర్ సెక్షన్ల పార్టీ... జరుగెహే..." అన్నాడు కోపంగా చిన్నయ్య.

"మీ కంటె ముందు నుంచి మేమే ఈకర్ సెక్షన్ల సేవ చేస్తానం... మా పార్టీ ఈకర్ సెక్షన్ల కోసమే పుట్టింది... జిందాబాద్ జిందాబాద్... తపేలా పార్టీ జిందాబాద్..." రంగయ్య వెంటనున్న తపేలా పార్టీ మనిషి అరిచాడు—

"నోర్మూయిరా ఖుర్రవా ఎదవ- మీ పార్టీ ఈకర్ సెక్షన్ల పార్టా!... పోయిన ఎలక్షన్ల ఈకర్ సెక్షన్ల గుడిసెలన్ని తగుల పెట్టినప్పుడు ఏడబోయిందో ఈ తెలివి?..." చెంబు పార్టీ నుంచి అరుపులు—

"మేం గట్ల తగుల బెట్టె టోల్లం కాదు మీరే తగులబెట్టి మా పేరు బదునాం చేసిండ్లు..."

"అవునవును అడ్డ బాప గుట్టకాడ వంతెన కట్టిస్తనని మా ఎమ్మెల్లేనే కడు జనం దగ్గర... సర్కార్ దగ్గర డబ్బు దొబ్బి పత్తా లేకుండ ఉడాయించింది—"

"అవుమల్ల— నువ్వు సొక్కం పార్టిల వున్నవను కుంటానవా... ఈకర్ సెక్షన్లకు భూము లిస్తున్నం, బర్రెల్నిస్తున్నం అని ఇచ్చినట్టె ఇచ్చి బొమ్మురుదుల పేర బావల పేర రాసుకునేది ఎవ్వలో ఈకర్ సెక్షన్లకు ఎరికే..."

"అవునవును... ఎందుకెరుకలే... పోయినేడు ఈకర్ సెక్షన్ల సేవ చేస్తాం అని అరిజన వాడలు ఊడ్చి పుల్లమ్మకు కడుపు చేసి దాని బావిల నూకింది ఎవరో అందరికి ఎరికే..."

"అవున్నా... మా పార్టే కాదు... ఈకర్ సెక్షన్ల పార్టీ అనుకుంటవే... ఈకర్ సెక్షన్ల పొల్లలను తీసుకపోయి హైద్రాబాద్‌ల అమ్మి వొస్తాంది..."

"నోర్మూయిరా... ఇప్పసారా పోసి మేమే కాదు ఓట్లు కొంటానం..."

"అవున్నా చెంబుల కొద్ది గుడాంబా గుమ్మరించి మేమే కాదు ఓట్లు కొంటుంది..."

"ఈ దున్నపోతుల మాట ఇనకుండ్లి జనులారా మాదే ఈకర్ సెక్షన్ల పార్టీ..."

"ఈ లంబ్డి కొడుకుల మాట ఇనకుండ్లి జనులారా మాదే మీ పార్టీ... ఈకర్ సెక్షన్ల పార్టీ..."

అలా బూతు మాటల్లోకి దిగి పోయి ఒకరి నొకరు నెట్టుకుంటూ హరిజన గుడిసెల్లోకి పోవడానికి పోట్లాటకు దిగాయి ఆ వీకర్ సెక్షన్ల పార్టీలు...





ప్రభవ ఉగాది సందర్భంగా రాజమండ్రి కళా దర్బారు బాలలకు, నాట్యంలో ప్రత్యేకంగా నిర్వహించిన పోటీలలో ఆంధ్ర నాట్యాన్ని ప్రదర్శించి మొదటి బహుమతి గెలుచుకున్న చిరంజీవి పువ్వుల విజయలక్ష్మి. తన నృత్యంతో నాటి సభను విశేషంగా అలరించి డాక్టర్ సన్యాసి రావు నుంచి బహుమతి అందుకున్న ఈ చిన్నారి శ్రీ సప్పా దుర్గాప్రసాద్ వద్ద నృత్యాన్ని అభ్యసిస్తున్నది. రాజమండ్రిలోని వి.టి. కాన్వెంట్‌లో నాల్గవ తరగతి చదువుతున్న విజయలక్ష్మి ముమ్మందు నాట్యశాస్త్రాన్ని ఔపోసన పట్టగలదనడం స్వభావోక్తి అవుతుంది.

గుడిసెలో చెంద్రయ్య కొన ఊపిరితో కొట్టుకుంటున్నాడు — భార్య, పిల్లలు చుట్టూ కూర్చొని ఏడుస్తున్నారు.

భర్త పడుతున్న అవస్థను చూడలేక చెంద్రయ్య భార్య నర్సమ్మ గుడిసె బయటి కొచ్చి రెండు చేతులు జోడించి దీనంగా ప్రార్థించింది...

"అయ్యా ... మీరు నా పిల్లల గోస సూడుండ్లి... మా మావ... ఎట్లనో సేత్తాండయ్యా... ఎవలన్న ఒగ డాకుటరును రానీయండ్లయ్యా..."

"మా డాక్టరే చెంద్రుగాన్ని చూడాలె—" అంటూ చిన్నయ్య ముందుకొచ్చాడు.

"అట్లెట్ల... మా డాక్టరే చెంద్రుగాన్ని చూడాలె..." అంటూ రంగయ్య ముందుకొచ్చాడు.

"మా పార్టే... మా చెంబు పార్టే ఈకర్ సెక్షన్ల పార్టీ... మా డాక్టరే చెంద్రుగాన్ని ముట్టుకోవాలె—"

"మా పార్టే... మా తపేలా పార్టే ఈకర్ సెక్షన్ల పార్టీ... మా డాక్టరే చెంద్రుగాన్ని ముట్టుకోవాలె..."

"ఎవలన్న ఒగలు డాకుటరును రానియుండ్లుల్లా... ఒయ్య మీ కాల్మొక్త... మీ బాంచెను... మీకు దండం పెద్దనయ్యా... మా గోస సూడుండ్లయ్యా..." గోడు గోడున విలపించసాగింది నర్సమ్మ.

తల్లి ఏడ్వడం చూసి పిల్లలు బిగ్గరగా ఏడుస్తున్నారు. భయం భయంగా అటు ఇటు చూడసాగారు...

చుట్టు పక్కల వాడల్నించి వచ్చిన జనం అక్కడ జరుగుతున్న వాదాన్ని... దొమ్మిని చూస్తున్నారు.

"ఒయ్యా... నీ కాల్మొక్త... ఓ దొర నీ కాల్మొక్తం..." ఇద్దరి కాళ్ల ముందు పడిపోయి..." నా పసుపు కుంకుమ నిలుపుండ్లి దొరా... నా పిల్లల్ని పచ్చుర్ని సేయకుండ్లి... డాకుటరును పోనీయుండ్లి దొరా..." రెండు చేతులు జోడించి వాళ్ల కాళ్లకు మొక్కింది నర్సమ్మ—

"నర్సమ్మ... నీకేం భయం లేదు లేవే— చెంద్రుగాన్ని మా డాక్టరు చూస్తడు..." చిన్నయ్య నర్సమ్మ రెక్క బట్టి లేవనెత్తాడు—

"నర్సమ్మ... మేం వున్నం చెంద్రుగాని పానాన్ని కాపాడ్తం— మా డాకుటరు చూస్తడు—" రంగయ్య మరో రెక్కపట్టుకొన్నాడు...

తల్లిని వాళ్లేదో చేస్తున్నారని ఏడుస్తున్న పిల్లల్లో ఒక పెద్ద పిల్లవాడు దోసిలితో మట్టి తీసి వాళ్ల కళ్లల్లో చల్లాడు...

"ఆ పోరగాన్ని పట్టుకోరా..." అన్నాడు చిన్నయ్య.

డాక్టర్ కొత్త రవీంద్రబాబు
నవలిక

మా మంచి మాస్టారు

వస్తుంది త్వరలో



# అమర్ ఖయ్యామ్

పెట్టెల భాగ్యలక్ష్మి జెరబెట్టకు; మిత్రుల నెత్తిమీద చై
పెట్టకు; సత్యమున్ విడిచిపెట్టకు; పండితులైనవారి ఛీ
కొట్టకు; వట్టి గప్పములు కొట్టకు; నమ్మినవారి గోతిలో
నెట్టకు; గద్దెలెక్కి తెగ నీల్గకు; మూల్గ కజీర్ణరోగివై.

ఎంతటి కష్టమేని సహియింపుము; నెమ్మెయి ప్రాణమున్న ప
ర్యంతము చేయి చాపకు మదాంధుల ముందు-నితాంత నిర్దయ
స్వాంతుల ముందు; నీచమగు యాచన కంటెను చావు మేలు; నీ
యంతట నీవు నిల్వబడరా! విడరా పరతంత్రభావముల్!

అచ్చటి భక్తులన్ గనిన యంతనె నాకును భక్తి పుట్టి నా
ముచ్చెలజోడు గోపురము ముందర చప్పున విప్పి లోనికిన్
జొచ్చితి; నిల్వలేక మనసున్, గుడిబైటకు వచ్చి చూచితిన్;
ముచ్చిలిపోయినార లెవరో మునిముచ్చులు కొత్తముచ్చెలన్

**డాక్టర్ కరుణశ్రీ "అమర్ ఖయామ్" పద్యకావ్యం నుంచి**

కాబోయే ఆస్థాన గుండా ఆ పిల్లాడ్ని పట్టుకొని తల మీద కొట్టాడు...

"అరేయ్ మా వీకర్ సెక్షన్ల పొలగాన్ని కొడ్తావ్..." వెంద్రయ్య గుడిసె బొంగు లాగి కాబోయే ఆస్థాన గుండా మీదికి వచ్చాడు రంగయ్య పార్టీ మనిషి.

వెంబు పార్టీ మనిషి కూడా వెంద్రయ్య గుడిసె బొంగులు లాగి అతని మీద కలయ బడ్డాడు...

గుడిసె సగానికి పడిపోయింది.

"ఓవ్వో... ఓ నాయనో... నా మావ సచ్చిండే..." వాళ్లను విడిపించుకొని సగం కూలిన గుడిసె లోకి పరుగెత్తింది నర్సమ్మ.

అప్పటికే వెంద్రయ్య కాళ్ల మీద చిన్న దూలం వచ్చి పడింది...

గావు కేక పెట్టి వెంద్రయ్యను బయటికి లాగుతున్నది నర్సమ్మ—

సహాయంగా రంగయ్య వెళ్లబోయాడు— "నువ్వెల్ల పోతవ్... నేను వీకర్ సెక్షన్ల మనిషిని..." అంటూ రంగయ్యను నెట్టేసాడు చిన్నయ్య—

చిన్నయ్య కోపంతో గుడిసె సూరులోంచి ఓ కట్టెను లాగి రంగయ్య మీదికి వచ్చాడు—

గుడిసె వప- కూరి వెంద్రయ్యను బయటికి లాగుతున్న నర్సమ్మ మీద పడింది... పిల్లలు గగ్గోలు పడి పెడ బొబ్బలు పెట్టారు—

"నీ యవ్వ ఈ దొంగ నాయాల్లను తరుముండ్లిరా" మాస్తున్న జనం నుంచి కుమ్మరి మల్లన్న ముందుకు దూసుకవచ్చాడు—

"మేం ఈకర్ సెక్షన్ల మన్సుల మంటె మేం ఈకర్ సెచ్చన్ల మనుసుల మని మా పాణాలు తీత్తారు... నడువుండ్లిరా... ఇక్కన్నుంచి ఎల్లిపోండ్లి..." ఆవేశంగా చిన్నయ్య, రంగయ్యల మీదికి వచ్చాడు—

అంతసేపు కేవలం ప్రేక్షకులుగా మిగిలి పోయిన జనానికి వెంద్రయ్య ప్రాణాల్ని కాపాడాలని వుంది... డాక్టర్లను ఆపుతున్న చిన్నయ్య, రంగయ్యలను వారి సహచరులను దూరంగా తరిమేయాలని వుంది— కాని ఎవరికి ధైర్యం చాల్లేదు. కుమ్మరి మల్లన్నను మాడగానే అందరికి ధైర్యం వచ్చింది.

జనం బాగాల్లా దూసుక వచ్చారు.

ముందుగా కొంతమంది వెంద్రయ్యను, నర్సమ్మను, పిల్లలను ఒక చెట్టు కిందికి చేర్చారు.

డాక్టర్లను కొంత మంది పట్టుకున్నారు.

కొందరు చిన్నయ్యను, రంగయ్యను వారి బలాలను తరిమేశారు.

"నీవ్వ వీళ్లారా మనకు సేవ చేసేది— వీళ్లారా మన బతుకుల్ని బాగు చేసేది? వీళ్లకు మన మీద జాలి వున్నాదిరా... వీళ్లకు మన మీద దయ వున్నాదిరా...... వీళ్లకు మన మీద పేమ వున్నాదిరా?... వుంటె గిట్ల ఒగ మనిషి చావు బతుకుల్ల కొట్టుకుంటంటె మేం సేవ చేత్తమంటె మేం సేవ చేత్తమని వాళ్ల దాంట్ల వాళ్లె కొట్టు క్కొని వచ్చిన డాకుటర్లను సూడనీయకుండ ఆపుత్రరా!... మనం ఎట్ల బోతె వాళ్ల కేందిరా... మనం ఎట్ల సత్తె వాళ్ల కేందిరా... వాళ్లకు మనం ఓట్లంరా... ఓట్ల కోసం ఈకర్ సెక్షన్ల మన తానకు వొత్తరా..."

కుమ్మరి మల్లన్న పిడికిలి బిగుసుకుంది—

డాక్టర్లు వణికిపోతున్నారు.

కుమ్మరి మల్లన్న, చాకలి ఎల్లయ్య, ఓదెలు వాళ్ల చేతులు పట్టుకొని జెర వెంద్రుగాన్ని సూడుండ్లి బాంచెను... వెంద్రుగాని పాణాలు కాపాడుండ్లి బాంచెను—" అంటూ ప్రాధేయపడ్డారు.

చిన్నయ్య తీసుకొచ్చిన డాక్టరు వణికి పోతూ తన అసలు రూపం ఏమిటో చెప్పాడు... ఇందులో తన తప్పేంలేదని తనను వొదిలేయమని వేడుకున్నాడు—

అతన్ని వొదిలేసి... "తూ... నీలక్క లంబ్డి కొడుకులు - వాడు చిన్నయ్య మీ ఈకర్ సెచ్చన్ల నాయకుల్ని అని ఎంత పని చేసిండ్లో మాసిండ్లా..." అని ఉమ్మేశాడు మల్లన్న.

రంగయ్య తెచ్చిన డాక్టర్ను బతిమిలాడారు— అతడు నిలువునా వణికిపోతున్నాడు- మొహం నిండి చెమటలు పట్టేశాయి... అన్నా... నేను డాక్టర్ను కాను- రంగయ్య దొర స్నేహితునింట్ల పని మనిషిని - నన్ను డాక్టరు అని చెప్పి తీసుకొచ్చిండ్లు..." అంటూ రెండు చేతులు జోడించాడు...

"మాసిండ్లారా ఎల్లన్న... ఒరేయ్ చాకలి పుల్లన్న... కమ్మరి నర్సన్న... బెస్త గోపన్న... మనం ఈకర్ సెచ్చన్లమని మనకు సేవచేత్తమని వచ్చే నాయకుల పగటి వేషాలు మాసిండ్లా... మాసి నావురా ముత్తిగ... అరిజన వాడని వాళ్లకు పేమ గదారా... ఓడు డైవర్ని డాక్టరని తీసుకొచ్చిండు. ఓడు ఫని మనిషిని డాకుటరని తీసుకొచ్చిండు... మనిషి ఈడ చావు బతుకుల్ల వుంటె వాళ్ల ఏస్తున్న ఏషాలు మాసిండ్లా మనం కలువంగెనే ధొంగనాకొడుకులు పారిపోయిరి గదరా... మనం ఈకర్ సెచ్చన్లం మనకు సేవ చేత్తమని వచ్చిన దొంగ లంబ్డి కొడుకులు పారి పోయిరి గదరా... అసలు ఈకర్ సెచ్చన్లు వాళ్లురా... బలీన వర్గం వాళ్లదిరా... మనం కాదు బలీనులం. మనది కాదు బలీన వర్గం. మనం ఒక్కటైతె అసోంటి కుక్కలన్ని మన ముందు తోకాడిస్తయిరా... అరేయ్ గోపన్న నువ్వు బండి కట్టు వెంద్రుగాన్ని పట్నం తీసుకపోదాం. ఎల్లన్న... పుల్లన్న మీరు గుడిసె ఏయిండ్లి. ముత్తక్కలస్వక్క నువు నర్సమ్మను పిల్లల్ని సూడుండ్లి... మన బతుకుల్ని మనమే బాగుచేసుకోవాలె అన్నా... మనం కలిసి మన బతుకుల్ని బాగు చేసుకోవాలె అన్నల్లారా... అక్కల్లారా... ఈ దొంగలు మనల్ను బాగు చేయరు. మనల్నింక బలీనుల్ని చేత్తరు..." అందరి కళ్ళలోకి వెలుగుల్ని, గుండెల్లోకి కొత్త ఊపిరిని ఊదాడు మల్లన్న. *